విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 22, ఆగస్టు 2023

సాగునీటి ప్రాజెక్టుల సాధన సదస్సు జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సుయాత్రలో భాగంగా సెప్టెంబర్ 1న రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రసదస్సు నంద్యాల పట్టణంలో జరుగుతుందని, జిల్లాలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు,సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్. రంగనాయుడులు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు,సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్ రంగ నాయుడు,సీపీఐ జిల్లాసహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడులతో కలిసి వారు రాష్ట్రజాత గోడపత్రిక విడుదల చేశారు.కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి జి.సోమన్న, ఏపీ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూసీ కార్యదర్శి డి. శ్రీనివాసులు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు హరినాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, నాయకులు సామన్న, మాభాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో నరహంతక నరేంద్రమోడీ పాలనలో దేశ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్ల కోసం తమ సీట్ల కోసం అన్యోన్యంగా ఉన్న ప్రజల మధ్య మత కలహాలు సృష్టిస్తూ ఎవరైనా ఎదిరిస్తే వారిపై ఈడీ దాడులు, బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చివేస్తూ విచారణ లేకుండా జైళ్లల్లో ప్రజలను నిర్బంధిస్తూ మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న మోడీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి దాసోహమంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెంది వచ్చిన నిధులను నవరత్నాల పేరుతో వాటిని మళ్లించడం దారుణమన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు నిధులు లేకపోవడంతో ప్రాజెక్టులు పూర్తి కాక అరకొర పనులు జరుగుతుండడంతో ఏళ్ల తరబడి ప్రాజెక్టు పనులు కొనసాగడం విచారకరమన్నారు. దేశం, రాష్ట్రంలో జరుగుతున్న పాలనపై సీపీఐ రాష్ట్ర సమితి ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్రతో బయలుదేరి 26 జిల్లాలలో పర్యటించి ప్రజలను ఐక్యం చేసి త్వరలో జరగనున్న ఎన్నికలలో వారికి ఓటుతో తగిన బుద్ధిచెప్పి రాష్ట్రాన్ని రక్షించి దేశాన్ని కాపాడాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు.

నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టండి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : సోమయాజులపల్లె నుండి డోన్ వరకు నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 340బిలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో రైతులకు రూపాయి కూడా నష్ట పరిహారం చెల్లించకుండానే ఎన్.హెచ్. కాంట్రాక్టర్ అధికార మదం తో పనులు ప్రారంభించడం దారుణమన్నారు.రైతులకు నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించే విధంగా అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు దాదాపుగా 311 మంది రైతులు తమ భూమిని కోల్పోయి ఎలాంటి జీవనోపాధి లేక వంటను వేసుకోలేక రోడ్డున పడే పరిస్థితి నెలకొనిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.50 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నేషనల్ హైవే పనులను నిలుపుదల చేసి రైతులకు చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించే విధంగా ఉత్తర ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈవిషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డికి సీపీఐ నాయకులు అందజేశారు. ధర్నా కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు, తాలూకా తిరుమలేష్ దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,సీపీఐ నాయకులు సోమన్న, బాలస్వామి, శ్రీరాములు, ఆదినారాయణ, నాగేశ్వరరావు, నాగేష్, ఏఐవైఎఫ్ నాయకులు భరణి, ప్రదీప్, భాస్కర్, ప్రసాద్, కార్తీక్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు చూపాల్సిందే

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల కేంద్రమైన కొత్తపల్లిలో దాదాపు 300 మంది ఇల్లు లేని నిరుపేదలకు 2004 లో ఇంటి పట్టాలిచ్చారు కానీ వారికి ఇంతవరకు స్థలాలు చూపించలేదని అధికారుల నిర్లక్ష్య వైఖరిని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు ఖండించారు. మండల కార్యదర్శి వెంకట శివుడు అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలోని రాజకీయ నాయకులు దళితు లను ఎన్నికల్లో ఇంటిస్థలాల పేరుతో ఓట్లు దండుకోవడం తప్పా వారికి న్యాయం చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టాలున్న లబ్ధిదారులందరికీ స్థలాలు చూపించకపోతే జిల్లా స్థాయిలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అరుణకు అందజేశారు. కార్యక్రమం లో మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి, మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్షురాలు ప్రశాంతకుమారి, వ్యకాస జిల్లా నాయకురాలు మాణిక్యమ్మ, రాణెమ్మ, మూర్తి, జాబి, జయ, జయమ్మ, నాగమణి, కమ లమ్మ, సత్యరాజు, హుస్సేనయ్య, ఏఐటీయూసీ నాయకులు లల్లు హసన్, పుల్లయ్య, మహమ్మద్ భాష, చాంద్‌బాషాలు పాల్గొన్నారు.



పుల్లారెడ్డిని పరామర్శించిన బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : స్థానిక శివరాం థియేటర్ సమీపంలో నివాసం ఉండే కొణిదెల పుల్లారెడ్డి అనారోగ్యానికి గురై కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పల్లె మాజీసర్పంచ్ బీసీ రాజారెడ్డి సోమవారం వైద్యశాలలో పుల్లారెడ్డిని పరామర్శించి ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారివెంట నంద్యాల వాణిజ్య విభాగం చైర్మన్ టంగుటూరి సీన య్య, అత్తర్ కలాం, రాయలసీమ సలాం,ఖాదర్, తదితరులున్నారు.

సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : డోన్ బ్రాంచ్ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న బుధవారం ఉదయం 10 గం.కు అగ్రిగోల్డ్ బాధితుల జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని డోన్ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బాషా, చంద్రశేఖర్, శ్రీరాములు,వీరాంజనేయులు, నాగేశ్వర రెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 15న విజయవాడలో జరిగే ధర్నా, జిల్లాలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించి మీ సలహాలను ఇవ్వాలని కోరారు. ఈసమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరుపబడుతుందన్నారు. సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి గుంగి, రమేష్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు.

అన్నదానం మహాదానం

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసి డెంట్, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్పందన అర్జీదారులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల కోసం రెడ్ క్రాస్ వారు చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో మూడో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగరాజు సోమవారం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కోర్సులో భాగంగా కంప్యూటర్, వెల్డర్, మెకానిక్ డీజిల్ ఉంటుంది. రెండేళ్ల కోర్సులో భాగంగా ఫిట్టర్, మెకానిక్ మోటార్ వెహికల్, డ్రాఫ్ట్ మెన్‌సివిల్, ఎలక్ట్రీషన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ తదితర కోర్సులకు ఈనెల 26వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 30న ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు ఫోటోలతో హాజరుకావాలన్నారు.

నందికొట్కూరు రూరల్ సీఐగా...



విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు రూరల్ సీఐగా విజయభాస్కర్ సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ రూరల్ సీఐ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నందికొట్కూరు అర్బన్ సీఐగా పని చేస్తున్న విజయ భాస్కర్ బదిలీపై రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు ప్రజాసంఘాల నాయకులు, పట్టణంలోని పాత్రికేయులు ఆయనను కలిసి శాలువతో సత్కరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో వేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కౌన్సిలర్ బోయ జయమ్మ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో శిథిలావస్థలో ఉన్న మంచినీళ్ల ట్యాంకును మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డికి తెలియ జేశామన్నారు. దీంతో స్పందించిన చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా తక్షణమే శిథిలావస్థలో ఉన్న మంచినీళ్ల ట్యాంకును మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని వాటికి సంబంధించిన డి ఈ, ఏ ఈలను ఆదేశించడంతో అధికారులు వేగంగా పనులు పూర్తిచేసి మంచినీళ్ల ట్యాంకును పునరుద్ధరించడం జరిగిందన్నారు.

మల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : బందార్లపల్లి గ్రామ సమీపంలో శ్రీ నేలబెలం మల్లేశ్వర స్వామికి శ్రావణమాస సందర్భంగా సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవి స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గ్రామ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : సెప్టెంబర్ 3న మండలంలో నిర్వహించనున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు వి.సుంకయ్య, మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్, పట్టణ కార్యదర్శి నారాయణలు పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో బస్సుయాత్ర గోడపత్రిక విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాయకులు నిర్వహిస్తున్న బస్సుయాత్రలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రజలు, కులాలు, మతాల పేరుతో విభజిస్తూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కేవిధంగా 4 లేబర్ కోడులుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. వాటికి లోను కాకుండా ఐక్యంగా దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నెలలో ఏదో ఒక మూల నుంచి బటన్ నొక్కి ప్రజాదానాన్ని వృధా చేస్తున్నారని అలా చేయడంతో ప్రజాధనాన్ని వృధా అవుతుందన్నారు.కార్యక్రమంలో దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శి అబ్బాస్, పుల్లయ్య, చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, సీపీఐ కొండపేట శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

జీపుజాత విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఈనెల 28,29 తేదీల్లో నిర్వహించనున్న జీపుజాతను విజయవంతం చేయాలని జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజర్ సెక్రెటరీ శివ, బాలకృష్ణలు పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో శివబాలకృష్ణ మాట్లాడుతూ సీపీఐ తలపెట్టిన బస్సు యాత్ర అనుబంధంగా జీపు జాత ఈనెల 28,29 తేదీల్లో ఆళ్ళగడ్డ, బనగానపల్లె నియోజక వర్గాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28న ఉదయం 9 గంటలకు పెట్రోల్‌బంక్ సర్కిల్ నందు జీపు జాత ప్రారంభమవుతుందన్నారు.కార్యక్రమానికి సీపీఐ జిల్లా నాయకులు హాజరవుతారన్నారని తెలిపారు.సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, కర్షకులు,కార్మికులు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, గఫూర్, నాగాంజనేయులు, రామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని పాఠశాలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-డోన్ : ప్రభుత్వ అనుమతులు లేకుండా నడిపే ఎస్.వి.హెచ్.సి పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక చిగురుమానిపేటలో ఉండే "శ్రీ వెంకటేశ్వర హరిజన కమిటీ పాఠశాల"ను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్పందనలో తహశీ ల్దార్ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి "సూర్య ప్రతాప్" మాట్లాడుతూ "మొన్నటిదాకా శ్రీ వేంకటేశ్వర హరిజన కమిటీ విద్యాసంస్థను ఎయిడెడ్ పాఠశాలగా కొనసాగించి, ప్రభుత్వం లోకి విలీనం చేసిన తరువాత నేడు ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతూ విద్యార్థుల నుండి ఫీజు వసూళ్ళకు పాల్పడుతున్నారని కావున తక్షణమే ఈ పాఠశాలను సీజ్ చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ పాఠ శాల నడుపుతున్నప్పటికీ విద్యా శాఖ అధికారులు ఎందుకు అటువైపు చూడడం లేదనేది అర్థం కావడం లేదన్నారు. అధి కారులు స్పందించి పాఠశాలను సీజ్ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ సమితి నాయకులు మనోజ్, వంశీ, శశిధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం..శివునికి జలాభిషేకం

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని కోట వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో శివునికి సోమవారం రైతులు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు వర్షాలు కురవాలని శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లి పాతాళగంగా జలంతో ఆంజనేయస్వామి దేవాలయంలోని శివునికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త గుంజుపల్లి లక్ష్మారెడ్డి, గోవిందరెడ్డి, ఉపేంద్ర రెడ్డి, చింత విజ్జి, కురువ శీను, బ్రహ్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల కష్టాల తొలగింపునకే భూరక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : రైతన్నల కష్టాలను తొలగించాలన్న గొప్ప ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగనన్న వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అమ్మవారిశాలలో గ్రామ సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన చాగలమర్రి, మల్లెవేముల గ్రామాల రైతులకు సర్వే పూర్తయిన భూహక్కు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాన్ని రైతుల కోసం చేపట్టలేదన్నారు. డ్రోన్‌ల సాయంతో సంబంధిత రైతుల భూమిని ఖచ్చితంగా నిర్ణయించి హద్దులను ఏర్పాటు చేసి సర్వే రాళ్లను ఏర్పాటు చేశారన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎవ్వరూ తొలగించలేని విధంగా హక్కు పత్రాలను రైతులకు అందజేస్తున్నామన్నారు. అలాగే మండలంలో సన్న చిన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను దృష్టిలోని ఉంచుకొని వైయస్సార్ జలకళ కింద రైతులకు ఉచితంగా బోర్లు వేయడం జరిగిందని, అందులో భాగంగానే ఐదుగురు రైతులకు మంజూరైన ఉచిత విద్యుత్ మోటర్లు పంపుసెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, ఉప మండల అధ్యక్షుడు ముల్లా రఫి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో క్రీడాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎద్దుల పాపమ్మ డిగ్రీ కళాశాల మైదానంలో రూ.1.26 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. శాప్ ఆధ్వర్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో 4 నెలల్లో ఇండోర్ స్టేడియాన్ని నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే గంగుల అన్నారు. ఆళ్లగడ్డ యువత క్రీడల్లో రాణించి మన ప్రాంతానికి జాతీయస్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలన్నది తమ చిరకాల వాంఛ అని, క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివరామయ్య, శాప్ అధికారులు, కౌన్సిలర్లు గోట్లూరు సుధాకర్ రెడ్డి, బాలబ్బి, వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, చింతకుంట శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల రాజీనామా

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలంలోని బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన నలుగురు వార్డు సభ్యులు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ మహబూబ్ దౌలాకు సోమవారం అందజేశారు.గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యురాలు, ఉపసర్పంచ్ సుబ్బ లక్షుమ్మ, 1వ వార్డు సభ్యురాలు అనురాధ, 6వ వార్డు సభ్యురాలు సుధారాణి,8వ వార్డు సభ్యురాలు స్వర్ణలతలు తమ రాజీనామా పత్రాలను రాతపూర్వకంగా ఎంపీడీఓకు అందజేశారు.ఇదిలా ఉండగా గ్రామంలో 8 వార్డు సభ్యులు వైసీపీ మద్దతుదారులుగా ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు. ఇటీవలే 5వ వార్డుకు ఉప ఎన్నిక జరిగింది. గ్రామంలో వైసీపీ ఆధిపత్య పోరు వల్లే నలుగురు వార్డు సభ్యులు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.ఈసందర్భంగా రాజీనామా చేసిన వార్డు సభ్యులు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేసినట్లు తెలిపారు.

ఇరిగెలను కలిసిన మాజీ మంత్రి శిల్ప

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక శ్రీనివాస్ నగర్‌లోని ఇరిగెల బ్రదర్స్ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రివర్యులు శిల్ప మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్‌భాష, ముస్లిం మైనార్టీ నాయకులు అమీర్, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు కలిశారు.ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులపై ఆళ్లగడ్డ తాలూకా వైసీపీ సీనియర్ నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డితో వారు చర్చించినట్లు సమాచారం.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఉపాధ్యాయులకు జేఎల్ ప్రమోషన్లు కల్పించాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ కోరారు.స్థానిక జిల్లా కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఆజంబేగ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ప్రారంభించి అందులో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించారన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను ప్రభుత్వ ఉత్తర్వులు 32 తేదీ 18.9. 2008 ప్రకారం మొత్తం ఖాళీలలో 50% పోస్టులు డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా అదిక శాతం పోస్టులు బోధనేతర ఉద్యోగుల ద్వారా, మిగిలిన 40% పోస్టులను పాఠశాలలందు పనిచేస్తున్న అర్హతలున్న ఉపాధ్యాయులతో కల్పించాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-రుద్రవరం : చందలూరుకు చెందిన ఓబు లేసు అనే వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం జీవితంపై విరక్తి చెంది పంట పొలాలకు ఉపయోగించే క్రిమిసంహారక సేవించగా, గమనించిన బంధువులు 108 వాహనానికి సమాచారం అందించడంతో స్పందించిన సిబ్బంది గ్రామానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తము ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం : ఎమ్మెల్యే శిల్పా రవి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం, ఒక్కరు వస్తారా, వందమంది వస్తారో తేల్చుకుందామని ప్రతి పక్షాలకు ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి ఛాలెంజ్ విసిరారు. తాజాగా రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగుర వేసి, ప్రజల్లో తమ సత్తా మరోసారి నిరూపించామని తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా పరిదిలో జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సాధించిన విజయాలపై వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి పారదర్శక, ప్రజాసంక్షేమ పాలన పట్ల ప్రజలు తాజాగా రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఓటు ద్వారా వైఎస్సార్ పార్టీపై విశ్వాసం, నమ్మకాన్ని తెలియజేశారన్నారు. టీడీపీ, జనసేన, వారి మద్దతుదారులు వైసీపీ పని అయి పోయిందని చేస్తున్న దుష్ప్రచారానికి నేటి ఉప ఎన్నికల ఫలితాలే చక్కటి ధీటైన జవాబన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిచింది, రానున్న ఎన్నికల్లో గెలిచేది జగనన్ననే అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు వైఎస్సార్ పార్టీకే వస్తుందని ఈ ఉప ఎన్నికలు నిరూపించాయన్నారు. 66 సర్పంచ్ ఎన్నికల్లో 30 స్థానాల్లో వైసీపీ ఏకగ్రీవం కాగా, 36 స్థానాల్లో పోటీ చేయగా వాటిలో 23 స్థానాలను పార్టీ బలపరచిన అభ్యర్థులు విజయం సాధించారన్నారు. 66 స్థానాల్లో 53 స్థానాలు వైఎస్సార్సీపీ కైవసం చేసుకుందన్నారు. రాష్ట్రంలో 1062 వార్డులలో 756 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని 243 స్థానాల్లో పోటీ చేస్తే అందులో 150 స్థానాలు వైఎస్సార్సీపీ గెలిచిందన్నారు. లోకేష్ పాదయాత్ర, పవన్ కళ్యాణ్ పాదయాత్రలు వైసీపీ గెలుపును నిలువరించలేవన్నారు. ప్రతిపక్షనాయకులు ఉన్న కీలక ప్రాంతాలైన కుప్పంలో 6స్థానాల్లో 5 స్థానాలు వైసీపీ కైవసం చేసుకుందన్నారు. జిల్లాలో 19 స్థానాల్లో ఎన్నికలు జరిగితే 16 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందన్నారు.తెలుగుదేశం పార్టీ కేవలం 3 స్థానాలకే పరిమితమైందన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్రెడ్డి, వైస్ చైర్మన్ పాషావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, వైఎస్సార్సీపీ నాయకుడు నందంబాబురావు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు పక్కాదారి పట్టించడంతోనే అన్యాయం

విశాలాంధ్ర-డోన్ : రాజ్యాంగం కల్పించిన హక్కులకు తూట్లు పొడిచే విధంగా ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ నిధులను దాదాపుగా రూ.40 వేల కోట్లు పక్కదారి పట్టించి దళితులకు అన్యాయం చేశారని నేతలు ప్రభుత్వంపై మండిపడ్డారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉడుములపాడు దళితవాడలో అంబేద్కర్ పల్లెబాట కార్యక్రమం మండల కార్యదర్శి మధు అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్‌యాదవ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ కార్యక్రమంలో డోన్ సహాయ కార్యదర్శి గణ మద్దిలేటి, సభ్యులు రవి,మధు,నాగేంద్ర సుంకన్న,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే పట్టం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించి మరోమారు ప్రజాసంక్షేమానికే ప్రజలు పట్టం కట్టారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎన్నికల్లో గెలు పొందిన రహిమాన్‌పురం,పెండెకల్, అంబాపు రం నాయకులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తించే ఓట్లు వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు, యువత చదువుకునేందుకు విద్యాలయాల ఏర్పాటు వంటివి గెలుపుకు నాంది అన్నారు.

NANDIKOTKUR MUNCIPALITY
Expression of Interest (EOI)
Nandikotkur Municipality,Old Busstand,Nandikotkur,
Telephone No.08513-280312,
e-mail id:mc.nandikotkur@cdma.gov.in
Tender Notification No.09/NDKMPLTY/
Development Works/EI/2023,Dt:21/08/2023.of
Nandikotkur Municipality
The Commissioner, Nandikotkur Municipality, Nandikotkur invites Sealed expression of interest is invited from the experienced firms//
Organizations/Academic institutions for Open bid tender notification for Preparation of Detailed Project Report(D.P.R) to development works like Roads &Drains Under Grant released fromthe Govt of A.P to the Nandikotkur Municipality
Cost of tender schedule: Rs.5000/- in shape of DD in favour of Commissioner, Nandikotkur Municipality.
The Schedule Sale opening Date: 23/08/2023
The Schedule Sale Closing Date: 25/08/2023
Last Date for submission of tender schedule :25/08/2023i.e3rd day by 5.00P.M.
I>The successful bidder should submit the technical sanction estimate from the concerned authority to this Municipality with in the stipulated time.
Other Details can be had from the Engineering Section of Nandikotkur Municipality, Nandikotkur. The Municipal Commissioner, Nandikotkur Municipality have reserves all the rights to reject or postpone or fix up special conditions for all the bids with out assigning any reasons thereof.
E-Mail ID for Clarifications/ Communication:mc.nandikotkur@cdma.gov.in
Contact:No's:833390356, 8333903566
Commissioner, Nandikotkur municipality

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 22,ఆగస్టు 2023

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : సిపిఐ పార్టీ చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు జగన్నాథం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి అన్నారు. సోమవారం సిపిఎం మండల కార్యదర్శి టి.కృష్ణ అధ్వారంలో బస్సు యాత్ర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను తదితర నిరుపేదల అందరిని విస్మరిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్రాలకు బుద్ధి చెప్పేందుకే ఈ బస్సు యాత్ర 17వ తేదీన విశాఖపట్నంలో ప్రారంభమైన సిపిఐ బస్సుయాత్ర వచ్చేనెల 8వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ప్రాంతాలలో సమస్యలు తెలుసుకుంటూ వచ్చే నెల ఎనిమిదో తేదీన తిరుపతిలో చేరుకుంటుందని అన్నారు ఈ సమావేశంలో మండల రైతు సంఘం అధ్యక్షులు బాలరాజు మాధవ్ కృష్ణ వెంకటేశ్వర్లు వ్యాపారస్తుల సంఘం నాయకుడు కుమార్ ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక శాఖ మంత్రి గోబ్యాక్....

ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ కుడి కాలువ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో వైఫల్యం చెందిందని, సోమవారం రోజున ఎమ్మిగనూరు పట్టణానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గో బ్యాక్ ఆర్థిక శాఖ మంత్రి అంటూ పెద్ద ఎత్తున సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం,ఎమ్మిగనూర్, కోడుమూరు నియోజవర్గాలలో వలసలను నివారించి సాగునీరు,తాగునీరు అందించాలంటే ఆర్డీఎస్ తక్షణమే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 4టీఎమ్‌సీ ల గల ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తయితే 40000 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వారు తెలిపారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు దాటిన ఆర్డీఎస్ నిర్మాణానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గత ప్రభుత్వ కన్స్ట్రక్షన్ వారు 13 కోట్ల రూపాయల చేసిన పనులకు నిధులను విడుదల చేయలేకపోవడంతో పనులు వదిలేసి మధ్యలోనే వదిలేసి వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్డీఎస్ నిర్మాణానికి రూ 1985.42 రూపాయలను విడుదల చేసి తక్షణమే పూర్తి చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బి.టి చిన్నాన్న,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మ గురుడు పార్టీ ప్రజాసంఘాల నాయకులు బజారి,దాదావలి, మల్లికార్జునగౌడ్,కాజా,నరసింహులు,శంకర్,విజయేంద్ర,రాజీవ్,రోషన్ ఆంజనేయ,షరీఫ్, ప్రసన్న వీరేష్,మల్లికార్జున, ఇస్మాయిల్,మునిస్వామి, వీరేంద్ర,విజయ్,శాంతప్ప, పాల్గొన్నారు.

నూరు గదుల భవనం ప్రారంభం

విశాలాంధ్ర - మంత్రాలయం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి నూరుగదల భవనాన్ని మఠం ప్రస్తుత పీఠాధిపతి సుబ్బుదేంద్ర స్వామీజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నూరు గదుల భవనాన్ని మూలరాముల గానామకరణం చేశారు. గదుల నిర్మాణానికి సహకరించినటువంటి దాతలు సోమశేఖర్ ఫ్యామిలీకి మఠం ప్రస్తుత పీఠాధిపతి శేష వస్త్ర ఫల పుష్ప మంత్రాక్షలు ఇచ్చి ఆశీర్వదించారు.

యోగా పోటీలకు రవీంద్ర విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: రవీంద్ర విద్యానికేతన్, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల, జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు రవీంద్ర విద్యానికేతన్ నుంచి 8 -10 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో జి ఎస్ మోహిత్ కుమార్, 10 - 12 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో సి లిఖిత్, 10 - 12 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో జి.ఎస్ తేజేశ్వరి, 12 - 14 సంవత్సరాల విభాగంలో జి.ఎస్ లిఖిత ఎంపికయ్యారు. రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుండి ఈ.భవిత మరియు కే పూజిత 18- 21 అమ్మాయిల విభాగంలో ఎంపికయ్యారు. జి పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి జి ఉమేష్ గౌడ్ మరియు బివిఎల్ వరప్రసాద్ 21- 25 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో పి లలనప్రియ 21- 25 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో.ఎం జ్యోతి మరియు బి అఖిల 18 నుండి 21 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో, 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా రవీంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ జి వి ఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. తమ విద్యాసంస్థలలో కేజీ నుండి పీజీ వరకు అన్ని కేటగిరీలలో రాష్ట్రస్థాయి యోగ పోటీలకు మా విద్యార్థులు ఎంపికైనందుకు తమకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా యోగానీ రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని దీని వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, యోగా చేయడం వల్ల శారీరక ఉత్సాహంతో పాటు మానసిక ఉత్సాహం కూడా పెంపొందింపబడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డా. వై పాండురంగయ్య విద్యార్థులను అభినందించారు. కళాశాలల ప్రిన్సిపల్స్ డా. కేతః శ్రీనివాసమూర్తి, సి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : స్థానిక నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై 8 అర్జీలు అందాయని అదనపు కమిషనర్ పివి రామలింగేశ్వర్ తెలిపారు. ప్రధానంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కొత్త మురికి కాలువలు,ఎఫ్.సి.ఐ కాలనీలో రోడ్లు నిర్మించాలని, టెలికాం నగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్ కింద ఉన్న మురికి నీటిని తొలగించాలని, బుధవారపేలో ప్రజల సౌకర్యార్థం మారెమ్మ కుంట మైదానంలో ఒక పాఠశాల,అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం,మైదానం, సోమిశెట్టి నగర్ లో కొత్త స్ట్రీట్ లైట్స్,12వ వార్డ్ లో సిసి రోడ్లు, మహావీర్ నగర్ లో త్రాగునీటి పైప్లైన్, జానకి నగర్ లో కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని అర్జీలు ఇచ్చారన్నారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ వేణుగోపాల్,డీసీపీ మోహన్ కుమార్,మేనేజర్ చిన్న రాముడు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -హొళగుంద : కమ్యూనిస్టు కాలనీలో నివాసముంటున్న పేదలకు ఇంటిపట్టాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి మారెప్ప డిమాండ్ చేశారు. సోమవారం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కమ్యూ నిస్టు కాలనీ నందు సర్వే నంబర్.398ఏ గల భూమిని సీపీఐ ఆధ్వర్యం లో 2004వ సంవత్సరంలో భూ పోరాటం చేసి 2018వ సంవత్సరంలో పేద బడుగు బలహీన ప్రజలకు ఇవ్వడం జరిగింది.2018 సంవత్సరం నుండి అక్కడ ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న ప్రజలకు త్రాగునీరు,సీసీ రోడ్లు,డ్రైనేజీ లు,విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రభుత్వం మౌళిక వసతులు కల్పించి పట్టాలు ఇవ్వాలని లేకపోతే మండల ంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్ సమాధానమిస్తూ రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తామని అలాగే స్థలాన్ని కొలతలు చేసి నిర్ధారించి ప్రభుత్వ భూమి పట్టాలు మంజూరుకు ప్రతిపాదనలు పంపుతానని హామీని ఇచ్చారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం తహశీల్దార్‌కు అందజేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ రైతు సంఘం నాయకుడు కృష్ణ,నాయకులు అబ్దుల్లా,సలాం సబ్,నూర్ భాషా,వెంకన్న, అమీర్,ఇనహిత్,మహిళా సంఘ నాయకులు జాయిద మ్మ,భూలక్ష్మి,మీనాక్షి బసమ్మ,నరసమ్మ,వనజ మ్మ,రజియా బేగం,బేబీ,మనీ,పెద్ద మల్లమ్మ పర్వీనా,సాజన్,రామేశ్వరి,సరస్వతి, కవిత పాల్గొన్నారు.

వైసీపీలో నాలుగు స్తంబాలాట

- ఈసారీ కూడా తనకే సీటు అంటున్న హాఫీజ్‌ఖాన్
- కర్నూలు సీటు కోసం వైసీపీలో తీవ్ర పోటీ



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా కేంద్రమైన కర్నూలు శాసనసభ సీటుపై వైసీపీలో తీవ్ర పోటీ నెలకొంది. సీటుకోసం ఎవరు స్థాయిలో వారు ప్రయత్నం ముమ్మరం చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ తనకే సీటు వస్తుందని ధీమాతో ఉన్నారు. గత ఎన్నికలలో ఆయన టీడీపీ అభ్యర్థి టీజీ భరత్‌పై సుమారు 5వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. నాడు హాఫీజ్‌ఖాన్ విజయం కోసం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి తీవ్రంగా కష్టపడ్డారు. నగరంలో సుమారు 42 వేల ముస్లీం మైనారిటీలో ఓట్లు ఉండటంతో హాఫీజ్‌ఖాన్‌కుకలసి వచ్చింది. ఈ సారి కర్నూలు నగరంలో సీటు తన సతీమణి ఎస్వీ విజయమనోహారికి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కోరినట్లు తెలుస్తుంది. అయితే ఆమెకు ఇప్పటికే కేడీసీసీ బ్యాంక్ చైర్మెన్‌గా ఎంపిక చేశారు. నందికొట్కూరు కు చెందిన యువనేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కూడా కర్నూలు సీటు పై దృష్టిసారించినట్లు పుకార్లు ఉన్నాయి. ఇటీవల పార్టీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షులు అహ్మద్‌ఖాన్‌కూడా కర్నూలు సీటు కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుం. మైనారిటీలకు సీటు ఇచ్చేటట్లు అయితే అహ్మద్‌ఖాన్ ఇవ్వాలని ఎస్వీ మోహన్‌రెడ్డి కోరే అవకాశం ఉందని తెలుస్తుంది. కర్నూలునగరంలో రెడ్డి సామాజిక వర్గం ఓట్లు కూడా అధికంగా ఉండటంతో మంచి యూత్‌ఫాలోయింగ్ ఉన్న బైరెడ్డి సిద్ధారెడ్డి కూడా సీఎం జగన్ పోటీ చేయమంటే పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎస్వీ మోహన్‌రెడ్డి మాత్రం తనకు కానీ తన సతీమణి విజయమనోహారికి సీటు ఇవ్వాలని ఇప్పటికే అదిష్టానం వద్ద పెద్దఎత్తున వత్తిడి తీసుకువస్తున్నట్లు తెలుస్తుంది. అయితే సిట్టింగ్ హాఫీజ్‌ఖాన్‌ను కాదని మరోకరికి సీటు ఇస్తారా అనే అనుమానం ఉన్నా. ఇటీ వలన హాఫీజ్‌ఖాన్‌పై ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు , సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారం కారణంగా ఆయనకు సీటు రాకపోవచ్చనే మరో మైనారిటీ నేతకు సీటు ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం ఉంది. వైసీపీలో కర్నూలు సీటు కోసం పెద్దఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీటు ఎవరికి ఇస్తారో అనే ఆసక్తి కరంగా మారింది. వీరిలో ఎవరికి సీటు ఇచ్చినా మరోకరు పూర్తిస్థాయిలో సహకరిస్తారా అనేది మాత్రం అనుమానమే.

విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదాం... ఏఐఎస్ఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న

విశాలాంధ్ర- పత్తికొండ : విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ, మండల జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే విద్యా రంగానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయడంలోపూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని నాడు-నేడు పనులు చేపట్టారని, పనులలో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించడం లేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : - ఏఐఎస్ఎఫ్ పత్తికొండ పట్టణ, మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పట్టణ అధ్యక్షులుగా వినోద్, కార్యదర్శిగా రమేష్, మండల అధ్యక్షులుగా సమీర్, కార్యదర్శిగా శివ లతోపాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ భవన మరమ్మత్తులకు నిధులు మంజూరు

రాష్ట్ర ఆర్థిక మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

విశాలాంధ్ర - కర్నూలు : సోమవారం కలెక్టరేట్ కార్యాలయ పునరుద్ధరణ నిమిత్తం రహదారులు , భవనాల శాఖ ఆధ్వర్యంలో మరమ్మత్తుల అంచనా మొత్తం రూ.808 లక్షల పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రహదారి మరియు భవనాల శాఖ అధికారులతో మాట్లాడుతూ కలెక్టరేట్ భవనం నందు వర్ష కాలంలో నీరు కారకుండా లీక్ ప్రూఫ్ పనులు, భవనంలో ఉన్న అన్ని టాయిలెట్స్ పునరుద్ధరణ, పాడైపోయిన కిటికీలను తొలగించి యూపివిసి కిటికీలు అమర్చుట, సన్ షేడ్స్, అవసరమైన చోట ఫ్లోరింగ్, సునయన ఆడిటోరియం నందు సీటింగ్, సౌండ్ ప్రూఫ్, సౌండ్ సిస్టం, ఫ్లోరింగ్, ఫాల్ సీలింగ్, ఏసి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు మరమ్మత్తులను నాణ్యతతో నిర్మించి ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉండేలా భవనాన్ని సవరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రి జిల్లా కలెక్టర్ డా.జి.సృజనకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ బాబు, డిఈ రవిచంద్ర, 17వ వార్డు కార్పొరేట్ పద్మలత, ఆర్ అండ్ బీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్లో బియ్యం లేవు... పిల్లలను ఇంటికి తీసుకెళ్లండి

విశాలాంధ్ర-కోసిగి : అమ్మాయి చదువు.. సమాజానికి వెలుగు అన్న నినాదంతో ప్రభుత్వాలు బాలబాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎన్నో రకాల పథకాలు అమలు చేయడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం మండల కేంద్రమైన కోసిగిలోని ఏపీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు రోజు తినేందుకు అవసరమైన గత మూడు నెలలుగా బియ్యం సరఫరా నిలిచిపోయింది. అయితే అక్కడి ప్రిన్సిపల్ సదరు విద్యార్థులకు అవసరమైన విద్యతో పాటుగా మరో పాఠశాల నుండి పది క్వింటాళ్ల బియ్యం అరువు తెచ్చి ఆటంకం కలగకుండా ముందుకు సాగించారు. ప్రిన్సిపల్ చేసేది లేక హాస్టల్ సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం తెలిపారు. అందుకు స్పందించిన తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారు. ఈ ఏడాది మా పిల్లల విద్య ఎలా ? అని ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. నేను ఏమీ చేయలేను.. మీ పిల్లలను ఇంటి వద్ద నుండే రోజు పాఠశాలకు వచ్చి వెళ్లేలా సహకరించాలని సూచించారు. ఇదేమీ ప్రభుత్వం అని నిట్టూర్పు విరిచారు.

ఏపీ మోడల్ స్కూల్ లో ఉన్న బాలికల హాస్టల్

మీ పాపను హాస్టల్ల్ నుంచి తీసుకుని వెళ్ళండి....మా హాస్టళ్లలో బియ్యం లేవు. విద్యార్థులకు అన్నం పెట్టలేని పరిస్థితి మాది. రోజు స్కూల్ నుంచి మీ ఊరి నుండి చేయించండి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ హాస్టల్ సిబ్బంది ఫోన్ చేశారు.ఇదేంటి మోడల్ స్కూల్ కు సంబంధించిన హాస్టల్ కు బియ్యం ఎందుకు రాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఆసనం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ లోని విద్యార్థులకు ఈ అకాడమీ ఇయర్ లో ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు బియ్యం రాలేదు.ఈ హాస్టళ్లలో దాదాపు 78 మంది బాలికలు చదువుతున్నారు.మూడు నెలలుగా 78 విద్యార్థులకు ఎలాగైనా అన్నం పెట్టాలన్నా ఉద్దేశంతో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వేరే స్కూల్ నుంచి అరువుగా బియ్యం తెప్పించి, విద్యార్థులకు అన్నం పెట్టందని ఆ స్కూల్ల్ సిబ్బంది తెలిపారు.ఇప్పటికే దాదాపు పది క్వింటాళ్ల మేర, వేరే స్కూల్ నుంచి బియ్యం అరువు తెచ్చుకుని మరీ ఆ హాస్టల్ ను నడిపిస్తునట్లు విశ్వసనీయ సమాచారం.ఇకా రేపు 78 మంది హాస్టల్ విద్యార్థులకు అన్నం ఎలాగు పెట్టాలి, ఎవరి దగ్గర అరువుగా తెచ్చుకోవాలి అనే దుస్థితి ఆ హాస్టల్ కు ఏర్పడింది.దీంతో చేసేది ఎమి లేక విద్యార్థుల తల్లిదండ్రులకు మీ పిల్లలను హాస్టల్ నుంచి ఇంటికి తీసుకుని వెళ్ళండి.రోజు ఇంటి నుంచి స్కూల్ కు అప్ అండ్ డౌన్ చేయించండి మా హాస్టల్ కు బియ్యం వచ్చేవరకు మీ పిల్లలను స్కూల్ నుంచి మీ ఊరికి అప్ అండ్ డౌన్ చేయించండి అంటూ ఆ హాస్టల్ సిబ్బంది ఫోన్ చేశారని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయం పై సంబంధించిన హాస్టల్ సిబ్బందిని వివరణ కోరగా తమ హాస్టల్ కు మూడు నెలలుగా బియ్యం రాలేదని, ఇప్పటికే వేరే స్కూల్ల్ నుంచి అప్పుగా బియ్యం తెచ్చుకుని హాస్టల్ నడిపిస్తున్నామని తెలిపారు...మా హాస్టల్ బియ్యం లేకనే విద్యార్థులకు అలా చెప్పాము. బియ్యం ఉంటే ఎందుకు అలా చెబుతామని వారు అన్నారు. ఆ విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పి ఉంటారే తప్ప మెము అయితే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేయలేదని వారు అన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : జిల్లా స్థాయి యోగా పోటీలు కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఆదివారం రోజున జరిగాయి. ఈ పోటీలలో వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ యోగా పోటీలలో కర్నూలు జిల్లాకు చెందిన కర్నూలు మండలం పసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనిమిదో తరగతి విద్యార్థి కే.మల్లికార్జున ప్రథమ స్థానంలోనూ, తొమ్మిదో తరగతి విద్యార్థి ఇమామ్ భాష ద్వితీయ స్థానం సీనియర్ విభాగంలోనూ,జూనియర్స్ విభాగంలో ఆరో తరగతి విద్యార్థిని మోనా కిశ్వర్ ప్రథమ స్థానంలు దక్కించుకొన్నారు. సోమవారం ఉదయం పసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. విజయమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాస్థాయి యోగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ విజయమ్మ మాట్లాడుతూ మన విద్యార్థులు యోగా పోటీలలో ఉన్నతమైన ప్రతిభను ప్రదర్శించి సీనియర్ భాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా మీకు నచ్చిన వివిధ ఆటల పోటీలలో ప్రావీన్యం సంపాదించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటినుండే మీకు నచ్చిన ఆటలు ఎంపిక చేసుకుని ప్రతిరోజు సాధన చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. యోగ పోటీలలో విద్యార్థులు గెలుపొందడం పట్ల యోగా మాస్టర్ ప్రసన్నకుమార్ కృషి అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ,వ్యాయామ ఉపాధ్యాయులు భరత్ కుమార్ ,యోగా మాస్టర్ ప్రసన్నకుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ వైద్యశాల్లో అన్యాయంగా తొలగించిన 107 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు క్యాన్సర్ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో భర్తీ చేయాలని మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు.సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర డిప్యూటీ సెక్రటరీ టి రామాంజనేయులు అధ్యక్షత వహించగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ము నెప్ప రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్ మనోహర్ మాణిక్యం హాజరై ప్రసంగిస్తూ 16 నెలలుగా తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తీసుకోవాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఉద్యోగాలు ఇస్తామని చెప్పున్నారు గానీ వారు విమర్శించారు. కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లోనే క్యాన్సర్ హాస్పిటల్ లో 147 ఉద్యోగాలు ఉన్నాయని అలాగే కొత్త మెడికల్ కాలేజీలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇప్పటికైనా వారికి ఉద్యోగాలు వారికి ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఎస్ మునెప్ప. డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తూనే ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, ఆనందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో మూడో విడత ప్రవేశాలు

విశాలాంధ్ర -కర్నూల్ సిటీ : ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐలో మూడో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంస్థ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దామోదర చౌదరి,జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదినారాయణలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో ఫిట్టర్,ఎలక్ట్రీషియన్,డ్రాఫ్ట్ మెన్ సివిల్, మెకానికల్ తదితర కోర్సులలో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 27వ తేదీలోగా ధ్రువపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన వారితో పాటు ఇంటర్ డిగ్రీలో ఉత్తీర్ణత లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని పేర్కొన్నారు. ప్రతి ట్రేడ్ నందు మహిళలకు 33శాతం రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర - కల్లూరు : నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పరిషపోగు శ్రీనివాసరావు మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేపల్లె సామెల్ మాదిగ ఆధ్వర్యంలో కర్నూల్ పట్టణం నందు స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనాథ్ కి రిప్రజెంటేషన్ సమర్పించి, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగిలి రవి మాదిగ, కర్నూలు జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్‌మాదిగలు మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుండి ఒక సామాజికపరమైన అంశము, న్యాయపరమైన అంశము ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధత నేటికీ కల్పించకపోవడం భారతదేశంలో ఉండే మేధావులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు.తక్షణమే భారతీయ జనతా పార్టీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాట నిలబెట్టుకోవాలని అన్నారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విడుదల చేసే రుణాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని,రోడ్డుపక్కన చెప్పులు కుట్టుకునే మాదిగ చర్మకారులకు, మాదిగ నిరుద్యోగులకు ప్రతి జిల్లాలో చెప్పుల షాపుల కాంప్లెక్స్ లను నిర్మించాలని,చెప్పులు డబ్బులు కళాకారుల పింఛను ఐదువేల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అన్ని నియోజకవర్గ, అన్ని మండలాలు నాయకులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - సి.బెళగల్ : ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని మండల కమిటీ అధికారులు పరామర్శించారు.సి బెళగల్ మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో రైతు యం శ్రీకృష్ణదేవరాయలు 19/8/2023 తేదీన ఆత్మహత్య చేసుకోవడంతో సోమవారం మండల తహసిల్దార్ శేషఫణి,మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ ఎనగండ్ల గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్య రంగమ్మ మాట్లాడుతూ మా సొంత భూమి 1- 50 భూమితో పాటు రెండు ఎకరాలకు కౌలుకు తీసుకుని పత్తి పంట వేసుకునిసాగు చేస్తున్నాము అని గత రెండు సంవత్సరాల నుండి పంటలు సరిగా పండక పంటలు చేతికి రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు అధికమవడంతో ఏమి దిక్కుతోచని స్థితిలో నాభర్త ఆత్మహత్య చేసుకున్నానని మృతుని భార్య మండల కమిటీ అధికారులకు తెలిపారు. అనంతరం మండల కమిటీ అధికారులు రైతు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారు తెలిపారు. తహసిల్దార్ శేష ఫణి తోపాటు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్, వ్యవసాయ సిబ్బంది, ఆ గ్రామ విఆర్ఓ తిరుపాల్,ఆర్ బికే ఇంచార్జీలు ఈశ్వర్, రైతులు పాల్గొన్నారు.